RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం । 7 । ఆగస్టు । 2026

# అన్నారుగూడెంలో రైతు సదస్సు..

# వర్షపు నీటి సంరక్షణే ధ్యేయం

### ఫారంపాండ్లు, నీటి కుంటల నిర్మాణాలపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు



**తల్లాడ, ఆగస్టు 6(తెలంగాణ వాణి):**
మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు అధ్యక్షతన రైతు సదస్సు నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులు, నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. వ్యవసాయ రంగాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతి రైతు నీటి సంరక్షణ పద్ధతులు పాటించాలని ఉపసర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ, పొలాల్లో వర్షపు నీటిని నిల్వ చేసే విధానంపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. నీటి ఎద్దడిని తట్టుకునేందుకు రైతులు తప్పనిసరిగా ఫారంపాండ్లు, నీటి కుంటల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ కె. వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్ తో పాటు రైతులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, పులి వెంకట నర్సయ్య, గొడ్ల సీతారాములు, గొడ్ల యేసురత్నం, ఇస్నపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాలపురం పాఠశాలకు

# సీఎం రూ.30 లక్షలు మంజూరు



**ఖమ్మం, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
తిరుమలాయపాలెం మండలం గోపాలపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.30 లక్షలు మంజూరు చేశారు. సీఎం ఆదేశాల మేరకు పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, విద్యార్థుల కోసం సొంత నిధులతో తాత్కాలిక షెడ్ నిర్మించిన ప్రధానోపాధ్యాయురాలు నిమ్మతోట ఇందిరాను శాలువాతో సన్మానించి అభినందించారు. పాఠశాల పునరుద్ధరణ పనులకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి అభివృద్ధి పనులను వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ విల్సన్ ఎంపీడీఓ సిలార్ సాహెబ్, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి.హెచ్. రామకృష్ణ, ఏఎంఓ., ఎంఈఓ., సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు...

# అంగన్వాడీ కేంద్రంలో

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

### గ్రామ సర్పంచ్ కోర్సా రమేష్ అంగన్వాడి టీచర్కు అభినందించారు



**జూలూరుపాడు : ఆగస్టు 06 ( తెలంగాణ వాణి ):**
మండలం పరిధిలోని ఉన్న అనంతారం గ్రామపంచాయతీ లో ఈరోజు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడీ టీచర్ సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొర్సా రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ప్రతి తల్లి తన శిశువుకు డబ్బా పాలకు బదులుగా తల్లిపాలే అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం మాత్రమే కాకుండా అనేక వ్యాధుల నుంచి రక్షించే శ్రీరామరక్ష వంటివని, ప్రతి తల్లి ఈ విషయాన్ని గుర్తుంచుకుని బిడ్డకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారుల్లో రక్తహీనత నివారణ కోసం ఐరన్ సిరప్ పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ కొర్సా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత, ఆశా కార్యకర్త ఝాన్సీ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు:

# కలెక్టర్ హేమంత్

**ములుగు (తెలంగాణ వాణి)**



జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేసి, ఆగస్టు 12లోపు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో భద్రతా ఏర్పాట్లు, నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం, పైలాన్ నిర్మాణం, కార్యాలయాల్లో అవసరమైన సౌకర్యాలను సకాలంలో సిద్ధం చేయాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు.

# ఖమ్మం ప్రజాదర్బార్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,

# ఏన్కూర్ మండలం ఇంచార్జ్ గోవిందు శ్రీనివాసరావు

**తల్లాడ, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
టిపిసిసి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సంజీవరెడ్డి భవన్ లో గురువారం ప్రజా దర్బార్ కార్యక్రమం జిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలను వెంటనే పై అధికారులు, ప్రజా ప్రతినిధులతో మాట్లాడి ప్రజా సమస్యలు పరిష్కరించారు. ప్రతి గురువారం ఖమ్మం సంజీవరెడ్డి భవన్లో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఎస్కేప్‌ను పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్‌కి వినతి పత్రం అందజేసిన అన్నారు. గూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వీడిసి చైర్మన్ మారెళ్ల మల్లికార్జునరావు అన్నారుగూడెం నరసింహారావుపేట గోపాల్పేట, బిల్లుపాడు గ్రామాలకు సంబంధించిన ఎస్కేప్ పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కి అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వీడీసీ చైర్మన్ మారెళ్ల మల్లికార్జున రావు, రైతులు వినతిపత్రం అందజేశారు. ఎస్కేప్ ద్వారా అన్నారు. గూడెం గోపాలపేట నరసింహారావుపేట బిల్లుపాడు గ్రామాల రైతుల పంట పొలాలకు ఉపయోగపడే విధంగా ఉంటుం



దన్నారు. 1982 నుండి కొనసాగుతున్న ఎస్కేప్ ను తొలగించడం ద్వారా రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని దీన్ని తిరిగి పునరుద్ధరించాలని జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్‌ను కోరారు. ఈ సందర్భంగా సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఎస్కేప్ ను అధికారులతో ప్రజాప్రతినిధులతో మాట్లాడి తిరిగి పునరుద్ధరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారు వెంట రైతులు యల్లంకి వెంకటయ్య, మారెళ్ళ కోటేశ్వర రావు అన్నారుగూడెం బిల్లుపాడు, గోపాల్పేట గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# బేతాలపాడు గ్రామాభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని వినతి



**జూలూరుపాడు : ఆగస్టు 06 తెలంగాణవాణి :**
మండలంలోని మేజర్ పంచాయతీ అయినా బేతాలపాడు గ్రామపంచాయతీ ప్రజలు, రైతులు మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్ అధ్యక్షతన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్‌ను కలిసి గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో గ్రామంలోని డొంక రోడ్లకు గ్రావెల్ మంజూరు చేయాలని, బేతాలపాడులో స్వయంభువుగా వెలిసిన శ్రీ సోమలింగేశ్వర స్వామి ఆలయానికి బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు. అలాగే సీతారామ ప్రాజెక్టు పరిధిలోని రాజీవ్ కాలువ ద్వారా బేతాలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని సుమారు 5 వేల ఎకరాల వ్యవసాయ భూములకు గోదావరి జలాలు అందించి రైతులకు శాశ్వత సాగునీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ స్పందిస్తూ, గ్రామాభివృద్ధికి సంబంధించిన సమస్యలను దశలవారీగా పరిష్కరించి, ప్రతిపాదించిన పనులను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కె నాయుడు, వార్డు సభ్యులు భాస్కర్, బెల్లం ఉమేష్, వెంకటేష్, మాజీ యువజన అధ్యక్షుడు అనిల్ నాయక్, మండల నాయకులు చౌడం లక్ష్మీనారాయణ, చలమల గోవింద్, బానోతు సుక్లియా, బానోతు సుమన్, పీక్లా తండా నాయకుడు హరి సింగ్ నాయక్, కార్బరి ముఖ్య బిచ్చు నాయక్, బానోతు చిన్న శ్రీను, ధారావత్ శ్రీను, బాలాజీ, బానోత్ హోలీ, బానోత్ బిక్కు, ఆంగోత్ రవి, బానోత్ పుల్లు తదితరులు పాల్గొన్నారు.

# కూల్చివేతలపై కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ విమర్శలు

**మధిర, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
మధిరలో జరుగుతున్న కూల్చివేతల విషయంలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌పై చేస్తున్న ఆరోపణలను ఆ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో, మధిర మున్సిపాలిటీలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కూల్చివేతలు కూడా వారి పాలనలోనే జరుగుతున్నప్పటికీ బాధ్యతను స్వీకరించకుండా బీఆర్ఎస్‌ను లక్ష్యంగా చేసుకోవడం రాజకీయ కక్షసాధింపేనని విమర్శించారు. అభివృద్ధికి బీఆర్ఎస్ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, అయితే ప్రజలకు ముందస్తు నోటీసులు జారీ చేసి వారి సమస్యలను పరిష్కరించిన తర్వాతే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అండర్‌గ్రౌండ్ కరెంట్ ప్రాజెక్టుకు సంబంధించిన మొత్తం వ్యయం, మ్యాప్, కాంట్రాక్టర్ వివరాలను వెంటనే బహిరంగపరచాలని కోరారు. ఎలాంటి ప్రణాళిక లేకుండా రోడ్లు తవ్వడం వల్ల వ్యాపారులు, విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను



విస్మరించి రాజకీయ విమర్శలు చేయడం మానుకుని, అధికార పార్టీగా జవాబుదారీతనంతో వ్యవహరించాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిక్కి కృష్ణ ప్రసాద్, చిత్తారు నాగేశ్వరరావు, వై.వి. అప్పారావు, వీరారెడ్డి, బొగ్గుల భాస్కర్‌రెడ్డితదితరబీఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**అశ్వారావుపేట, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
అశ్వారావుపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, మహోన్నత విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తూడి దిలీప్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలు, విలువలు నేటి తరానికి ఆదర్శప్రాయమని, విద్య, క్రమశిక్షణ, ప్రజాసేవతో సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నంశెట్టి సత్యనారాయణ,



తుమ్మ రాంబాబు, మండల యూత్ అధ్యక్షుడు జూపల్లి ప్రమోద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు అర్పించారు.

# ప్రతి రేషన్ కార్డుదారునికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం: మంత్రి పొంగులేటి

**కూసుమంచి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుదారునికి నెలకు 6 కిలోల చొప్పున నాణ్యమైన ఉచిత సన్నబియ్యం అందిస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారపౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. కూసుమంచి మండలం ఈశ్వర మాదారం గ్రామంలోని చౌకధరల దుకాణంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి మూడు నెల ల ఉచిత సన్నబియ్యాన్ని లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశంలో రేషన్ వ్యవస్థ ద్వారా నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన దొడ్డు బియ్యం వినియోగంలో అనేక సమస్యలు ఉండేవని, ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రజలు నేరుగా వినియోగిస్తున్నారని తెలిపారు. పేద కుటుంబాలకు మెరుగైన ఆహార భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, తమ



కుటుంబాలకు ఎంతో ఉపయోగ పడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రేషన్ డీలర్ వై. సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడిన గంజాయిని దగ్ధం చేసిన ఎక్సైజ్ పోలీసులు



**తల్లాడ, ఆగస్టు 6 (తెలంగాణ వాణి) :**
మండల పరిధిలో గోపాలపేట గ్రామ సమీపంలో ఉన్న ఏ డబ్ల్యూ ఏం కన్సల్టింగ్ కేంద్రం లో గురువారం ఎక్సైజ్ పోలీసులు భద్రాద్రి కొత్త గూడెం జిల్లా లో పలు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 32 కేసుల్లో పట్టుకున్న 696 కేజీల పట్టుబడ్డ గంజాయి ని ఎక్సైజ్ పోలీసులు దహనం చేశారు. సుమారుగా దీని విలువ 1 కోటి 40 లక్షల విలువ చేస్తుంది అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో డి పి ఈ వో శ్రీనివాస రెడ్డి, సి ఐ ప్రసాద్, సి ఐ రాజు, సీతారామ రాజు ఎస్ ఐ, జయ శ్రీ సి ఐ, భద్రాద్రి కొత్తగూడెం అధికారులు పలువురు పాల్గొన్నారు.

# ఎస్పీ రోహిత్ రాజును కలిసిన హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రెటరీ రాజేశ్వరి



**తల్లాడ, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రెటరీ పర్వతం రాజేశ్వరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, డ్రగ్స్ తదితర అంశాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల్లో చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు తేలూరి చిన్న యేసు, సుహాసిని, నరసింహారావు, సాయిబాను, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జయశంకర్ సార్ జయంతి కార్యక్రమం



**ఏటూరునాగారం, ఆగస్టు6(తెలంగాణ వాణి):**
ములుగు జిల్లా ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జయంతి వేడుక ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, బి. రేణుక అధ్యక్షత వహించి, మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ అస్తిత్వం కోసం చేసిన కృషిని ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. అనంతరం చరిత్ర విభాగ అధిపతి వెంకటయ్య మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమ ప్రస్తానాన్ని 1969 నుంచి 2011 వరకు జయశంకర్ సార్ తుది శ్వాస విడిచే వరకు చేసిన ఉద్యమ కృషిని విద్యార్థులకు వివరించారు. జయశంకర్ సార్ రచన వోడవని ముచ్చట అనే రచన యొక్క ప్రాధాన్యతను మరియు దానిలో పేర్కొన్న ప్రముఖ అంశాలను ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు .అనంతరం నందిని సిద్ధారెడ్డి తెలంగాణ అమరులపై రాసిన పాటలోని రెండు చరణాలు వినిపించారు.

# తుడుందెబ్బ 30 ఏళ్ల పోరాటం చారిత్రాత్మకం : దుగ్గారపు వీరభద్రం



**టేకులపల్లి (తెలంగాణ వాణి)**
టేకులపల్లిలో తుడుందెబ్బ 30వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దుగ్గారపు వీరభద్రం మాట్లాడుతూ, ఆదివాసీల జల్‌జంగల్‌జమీన్ హక్కులు, భూ హక్కుల పరిరక్షణ కోసం తుడుందెబ్బ మూడు దశాబ్దాలుగా నిరంతర పోరాటం సాగిస్తోందన్నారు. ఐదవ షెడ్యూల్, పేసా, అటవీ హక్కుల చట్టాలను సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఆదివాసీ హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వట్టం నాగేంద్ర, గోగ్గల అశోక్, గ్రామ పటేల్ గోగ్గల బుచ్చయ్య, గ్రామ పెద్ద మనుషులు గోగ్గల చిన రాములు, దుగ్గారపు నాగయ్య, నరేష్, సంతోష్, తాటి మహేష్, దుగ్గారపు రమణ, యల్లబోయిన రమణ, జోగా రోజా, దుర్గ, జోగా లక్ష్మి, వట్టం సమ్మక్క పాల్గొన్నారు.

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం । 7 । ఆగస్టు । 2026

## ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం,మధిర ఆగస్టు:06 (తెలంగాణ వాణి):-**
తెలంగాణ రాష్ట్ర సాధన సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మధిర లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు.ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ అభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుల్లో ప్రొఫెసర్ జయశంకర్ ఒకరని పేర్కొన్నారు.ఆయన చూపిన మార్గంలోనే ప్రజా సమస్యల పరిష్కారం,సామాజిక న్యాయం,సమాన అభివృద్ధి కోసం బి.ఆర్.ఎస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్,మాజీ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు,19వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ వై.వి.అప్పారావు,వంగవీడు మాజీ సర్పంచ్ వీరారెడ్డి,బొగ్గుల భాస్కర్ రెడ్డి,కటికల సత్యనారాయణ రెడ్డి,ఆళ్ల నాగబాబు,సైదా, చిదిరాల రాంబాబు,తదితరులు,పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పించారు..

## సీనియర్ మైనింగ్ సర్దార్లకు ఓవర్‌మన్ పదోన్నతులు కల్పించాలి

**కే టీ కే-5 ఇన్‌క్లైన్ స్టాఫ్ నుండి సంఘీభావం**



**కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)**
సింగరేణి కార్పొరేట్ కార్యాలయం, కొత్తగూడెం ముందు ఓవర్‌మన్ పదోన్నతుల కోసం నిరాహార దీక్ష చేపట్టిన మైనింగ్ స్టాఫ్‌కు భూపాలపల్లి ఏరియా కే టీ కే-5 ఇన్‌క్లైన్ మైనింగ్ స్టాఫ్ సంఘీభావం తెలిపింది.సీనియర్ మైనింగ్ సిర్దార్లకు వెంటనే ఓవర్‌మెన్ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ కే టీ కే-5 స్టాఫ్ సభ్యులు శాంతియుతంగా నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారంలో జాప్యం చేయరాదని, అర్హులైన సీనియర్ మైనింగ్ సిర్దార్లకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి):**
తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ ఘనంగా నిర్వహించింది.రామవరంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జోహార్ జయశంకర్, జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత అయిన ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, ఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ నాయకులు గినారపు మహేందర్, పివికే ఫిట్ సెక్రటరీ నమిల్ల వెంకటేశ్వర్లు, మారపాక తిరుపతి తదితరులు పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## 6వ బెటాలియన్‌లో ఘనంగా జయశంకర్ జయంతి




**లక్ష్మీదేవిపల్లి (తెలంగాణ వాణి):**
చాతకొండలోని 6వ బెటాలియన్‌లో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ ఆచార్య కొత్తపల్లి జయ శంకర్ 92వ జయంతి ఘనంగా నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఏ.వి రమణయ్య, ఏ.ఓ సత్యవతి, ఆర్.ఐలు జె.లెనిన్ బాబు, సి.హెచ్.వి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్.ఎస్.ఐలు, మినిస్టీరియల్ స్టాఫ్, బెటాలియన్ యూనిట్ హాస్పిటల్ స్టాఫ్, బెటాలియన్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## జేఎంఈటీలకు ప్రమోషన్లు ఇవ్వాలి
## 72 గంటల దీక్షకు ఐఎన్‌టీయూసీ మద్దతు




**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
సింగరేణిలో జూనియర్ మైనింగ్ ఇంజినీరింగ్ ట్రైనీల (జేఎంఈటీ)కు ఓవర్‌మెన్ ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్పొరేట్ కార్యాలయం ఎదుట చేపట్టిన 72 గంటల నిరసన దీక్షకు ఐఎన్‌టీయూసీ నాయకులు సంఘీభావం తెలిపారు. 201617 బ్యాచ్‌కు చెందిన 800 మందిలో 2023 నాటికి అందరికీ ప్రమోషన్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం 200 మందికే పదోన్నతులు ఇచ్చి మిగిలిన 600 మందికి అన్యాయం చేశారని జేఎంఈటీలు ఆరోపించారు. అర్హులైన వారందరికీ వెంటనే ఓవర్‌మెన్ ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఐఎన్‌టీయూసీ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ త్యాగరాజన్, ఏరియా వైస్‌ప్రెసిడెంట్ రజాక్ దీక్షా శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఉద్యోగుల సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లామని, సీఎండీ, డైరెక్టర్లతో చర్చించి ప్రమోషన్ల సాధనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జేఎంఈటీలు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరుతో రూ.300 కోట్ల విదేశీ రుణమా?




**కౌన్సిల్‌కు తెలియకుండా డిపిఆర్ పంపారంటు**

**బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఫైర్**

**లక్ష్మీదేవిపల్లి ఆగస్టు 6 (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి పనుల కోసం జర్మన్ బ్యాంకు నుంచి రూ.300 కోట్ల రుణం తీసుకునేందుకు డీపీఆర్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారనే అంశం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంపై భారతీయ జనతా పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. లక్ష్మీదేవిపల్లిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి, ఇండిపెండెంట్ కార్పొరేటర్ కంభంపాటి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజాప్రతినిధులతో కనీస చర్చ కూడా నిర్వహించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటు న్నారని ఆరోపించారు. కౌన్సిల్ ఆమోదం లేకుండానే అభివృద్ధి పేరు తో జర్మన్ బ్యాంకు నుంచి రూ.300 కోట్ల రుణం కోసం డీపీఆర్ ప్రతిపాదనలు పంపడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.

**-అభివృద్ధి పేరుతో అప్పుల భారం?**

కార్పొరేషన్‌లో పారదర్శకత పూర్తిగా లోపించిందని, ప్రజా అవసరాల కంటే కమిషన్లు, స్వప్రయోజనాల కోసమే విదేశీ రుణాల వైపు పాలకవర్గం మొగ్గు చూపుతోందని ఆరోపించారు. ప్రజలపై భవిష్యత్తులో అప్పుల భారం మోపే నిర్ణయాలను తొందరపాటుగా తీసుకోవడం సరికాదన్నారు.

**-డీపీఆర్ రద్దు చేయాలని డిమాండ్**

ఇప్పటికైనా ఏకపక్ష నిర్ణయాలను విరమించి, రూ.300 కోట్ల రుణ ప్రతిపాదనను కౌన్సిల్ సమావేశంలో సమగ్రంగా చర్చించాలని కోరారు. ప్రజలకు మేలు జరిగేలా అన్ని రాజకీయ వర్గాల అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకోవాలని, అప్పటి వరకు జర్మన్ బ్యాంకు రుణానికి సంబంధించిన డీపీఆర్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ అంశంపై మున్సిపల్ పాలకవర్గం ఎలా స్పందిస్తుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.ఈ సమావేశంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాలు గాయత్రి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో దొంగల రాజ్యం సాగుతోంది.. మార్పు అనివార్యం : కూనంనేని




**భద్రాద్రి జిల్లాలో ఘనంగా ప్రారంభమైన సీపీఐ ప్రజాచైతన్య యాత్ర**

**కొత్తగూడెం ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
దేశంలో బీజేపీ పాలనలో దొంగల రాజ్యం కొనసాగుతోందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మార్పు అనివార్యమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన ప్రజాచైతన్య యాత్రను గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని ఏడూళ్లబయ్యారం గ్రామంలో ప్రారంభించారు. యాత్రకు ముందు సీపీఐ, ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించిన కూనంనేని, బయ్యారం క్రాస్‌రోడ్ రామానుజవరం మణుగూరుఅశ్వాపురంమొండికుంట వరకు సాగిన యాత్రలో పాల్గొన్నారు. డప్పు వాయిద్యాలు, జానపద నృత్యాలతో యాత్రకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను అప్పగిస్తోందని, ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతు, కార్మిక సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. యువత పోరాటాలతోనే కేంద్రం వెనక్కి తగ్గాల్సి వస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా హితవు పలుకుతూ, ఎన్నికల హామీలను అమలు చేయాలని, పేదల ఇళ్ల నిర్మాణం, సాగునీరు, పోడు భూముల పట్టాలు, నిర్వాసితులకు న్యాయం, అసంఘటిత కార్మికులకు రక్షణ వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సింగరేణికి ఓసీ-2 డీప్‌సైడ్ బొగ్గు బ్లాక్ దక్కడంలో సీపీఐఏఐటీయూసీ పోరాటాలే కారణమని పేర్కొన్న కూనంనేని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాడుతూనే ఉంటారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డిపుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, మున్నా లక్ష్మి కుమారి, ఎస్ డి సలీం, కే సారయ్య, సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, కమటం వెంకటేశ్వరరావు, మువ్వా వెంకటేశ్వరరావు రేసు ఎల్లయ్య దేవరకొండ శంకర్ యు రాహుల్ ఎస్కే ఫహీమ్, మహిళా సమాఖ్య, విద్యార్థి యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జయశంకర్ జయంతి



**టేకులపల్లి (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం. పవన్ కుమార్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రెండు నిమిషాల మౌనం పాటించారు. జయశంకర్ ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని విద్యాభ్యాసంతో సమాజ సేవకు కృషి చేయాలని ప్రిన్సిపాల్ సూచించారు. అనంతరం టేకులపల్లి శాఖ గ్రంథాలయంలో కూడా జయంతి వేడుకలు నిర్వహించారు.

## గాయపడిన చిన్నారికి రూ.20 వేల సాయం



**టేకులపల్లి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
బొమ్మనపల్లి గ్రామానికి చెందిన పోశెం వీరబాబు కుమార్తె కావ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. గురువారం కాంగ్రెస్ నాయకుడు కోరం సురేందర్ ఆసుపత్రికి వెళ్లి చిన్నారిని పరామర్శించి, వైద్యుల నుంచి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. చిన్నారి చికిత్స కోసం రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేసి, బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## టేకులపల్లి కేజీబీవీలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం




**టేకులపల్లి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**
టేకులపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఖాళీగా ఉన్న ఎంపీసీ (15), బైపీసీ (5) సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థినుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి భూక్య సంతు తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం తదితర సౌకర్యాలు ఉచితంగా అందిస్తామని చెప్పారు. ఆగస్టు 15లోపు అవసరమైన ధ్రువపత్రాలతో కేజీబీవీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7680976663ను సంప్రదించాలని సూచించారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ




**మధిర ఆగస్టు 6 (తెలంగాణ వాణి)**
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధని కుమార్,కౌన్సిలర్లు దోర్నాల శిరీష,రమణ నాయక్,కాలేజీ అధ్యాపక బృందం, విద్యార్థులు,పాల్గొన్నారు...

RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం । 7 । ఆగస్టు । 2026

# సింగరేణి చరిత్రలో చారిత్రక ఘట్టం

**ఒడిశా నుంచి తెలంగాణకు నైనీ బొగ్గు చేరిక**

**రాష్ట్ర విద్యుత్ అవసరాలకే తొలి ప్రాధాన్యం**

**సింగరేణి విస్తరణకు ప్రజా ప్రభుత్వ సంపూర్ణ సహకారం**

**అంతర్జాతీయ స్థాయిలోనూ సంస్థ విస్తరణకు కృషి చేస్తాంఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క**





కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి)

సింగరేణి చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం ఆవిష్కృతమైంది. ఒడిశా రాష్ట్రంలోని సింగరేణి నైనీ బొగ్గు గని నుంచి లోడ్ చేసిన తొలి బొగ్గు రైల్వే రేకు సుమారు 1,131 కిలోమీటర్ల ప్రయాణం పూర్తి చేసి గురువారం జైపూర్‌లోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎస్టీపీపీ) కి చేరుకుంది. ఇతర రాష్ట్రంలోని సింగరేణి గని నుంచి తెలంగాణ రాష్ట్రానికి బొగ్గు సరఫరా కావడం సంస్థ చరిత్రలో ఇదే తొలిసారి కావడంతో ఎస్టీపీపీలో పండుగ వాతావరణం నెలకొంది.

**భట్టి విక్రమార్క శుభాకాంక్షలు**

ఈ సందర్భంగా విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు వీడియో సందేశం ద్వారా సింగరేణి యాజమాన్యం, అధికారులు, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర విద్యుత్ అవసరాలే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యమని, తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తితో పాటు విద్యుత్ ఉత్పత్తి ద్వారా రాష్ట్ర ప్రగతికి తోడ్పడుతున్న సింగరేణి, ఇప్పుడు ఒడిశాలోని తన నైనీ గని నుంచి కూడా తెలంగాణకు బొగ్గు ను తీసుకురావడం చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు.సింగరేణి విస్తరణకు, బలోపేతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితోపాటు యావత్ క్యాబినెట్ కృషి చేస్తోందన్నారు. సింగరేణి సంస్థ పటిష్టత, విస్తరణకు ప్రజా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని, ఇటీవల తాడిచెర్ల-2 బ్లాక్, మణుగూరు డిప్‌సైడ్ బ్లాక్ల ను సంస్థకు సాధించామని తెలిపారు. సింగరేణి తెలంగాణకే పరిమితం కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలు, విదేశాలకు విస్తరించాలని, క్రిటికల్ మినరల్స్, రేర్ ఎర్త్ మినరల్స్ రంగంలోనూ అడుగుపెట్టాలన్నారు. ప్రపంచంలో అత్యుత్తమ మైనింగ్ సంస్థలతో పోటీపడేలా సింగరేణిని అంతర్జాతీయ సంస్థగా తీర్చిదిద్దుతామన్నారు.

**= 59 బాక్సుల్లో 4000 టన్నుల బొగ్గు**

నైనీ సమీప హిందోల్ రైల్వే సైడింగ్‌లో లోడ్ చేసిన తొలి రైల్వే రేకులో 59 బి ఓ ఎక్స్ ఎన్ వేగన్ల ద్వారా సుమారు 4000 టన్నుల జి-10 గ్రేడ్ బొగ్గు తెలంగాణకు చేరింది. ఈ బొగ్గును రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం వినియోగించనున్నారు.ఒడిశా నుంచి తెలంగాణకు తొలి బొగ్గు రవాణా విజయవంతం కావడంలో సహకరించిన తెలంగాణ ప్రభుత్వం, ఒడిశా ప్రభుత్వం, భారతీయ రైల్వేలు, సంబంధిత అధికారులు, ఉద్యోగులకు సంస్థ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**= తొలి రైల్వే రేకుకు ఘన స్వాగతం**

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి చేరుకున్న తొలి నైనీ బొగ్గు రైల్వే రేకుకు సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ&ఎం) ఎం. తిరుమలరావు ఘన స్వాగతం పలికారు. పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం కోల్ యార్డులో బొగ్గు అన్‌లోడింగ్ ప్రక్రియను ప్రారంభించారు.

**= రాష్ట్ర ప్రయోజనాలకే పెద్దపీట**

ఈ సందర్భంగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) ఎం.తిరుమలరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ విద్యుత్ అవసరాలకు పెద్దపీట వేస్తూ నైనీ గని నుంచి బొగ్గు సరఫరా ప్రారంభించామని చెప్పారు. ఇప్పటి వరకు సింగరేణి ఇతర రాష్ట్రాలకు బొగ్గు సరఫరా చేసిందని, అయితే ఇప్పుడు ఇతర రాష్ట్రంలోని తన గని నుంచి స్వరాష్ట్రానికి బొగ్గు తరలించడం సంస్థ చరిత్రలో అరుదైన ఘట్టమని పేర్కొన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో ఇటీవల తాడిచెర్ల-2, మణుగూరు డిప్‌సైడ్ బ్లాకులు సంస్థకు లభించాయని, త్వరలో మరికొన్ని గనులను కూడా సింగరేణికి సాధించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి సంస్థ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

**= 800 మెగావాట్ల కొత్త ప్లాంట్**

త్వరలో డైరెక్టర్ (ఈఅండ్ ఎం) ఎం. తిరుమలరావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం రాష్ట్ర విద్యుత్ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రస్తుతం మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ యూనిట్ నిర్మాణంలో ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడి సిహెచ్ చిరంజీవి , ఎస్టిపిపి జీఎం ఎం. నరసింహ రావు, జిఎం (ఈ అండ్ ఎం)సూర్యనారాయణ రాజు, గుర్తింపు కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ, వీరభద్రం , ప్రాతినిధ్య కార్మిక సంఘం నాయకులు, కనీస వేతనాల అమలు కమిటీ చైర్మన్ జనప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి గౌడ్, ఇతర అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## 10న జైలు భరో విజయవంతం చేయాలి: సీఐటీయూ




కొత్తగూడెం (తెలంగాణ వాణి):

కార్మికులు, రైతుల హక్కుల పరిరక్షణ కోసం ఆగస్టు 10న నిర్వహించే జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే. బ్రహ్మచారి, జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో కార్మికుల పని ప్రాంతాల్లో నిర్వహించిన సభల్లో వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మికులు, రైతులు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమానికి వందలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు, అంబాల దుర్గమ్మ, జూనుమల నాగేష్, నందిపాటి రమేష్,గంగ, పయ్యావుల రమేష్, మల్లయ్య, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## జీఎం పర్సనల్, వెల్ఫేర్ అధికారులను కలిసిన సీఐటీయూ నాయకులు






కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి):

సింగరేణి సంస్థలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జీఎం (పర్సనల్, ఐఆర్ అండ్ పీఎం) కిరణ్ కుమార్, జీఎం (వెల్ఫేర్) అజయ్ కుమార్‌ను సీఐటీయూ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మంద నరసింహారావు, రాష్ట్ర కార్యదర్శి తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ, సింగరేణి అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ప్రమోషన్లలో పారదర్శకత పాటిస్తూ యాజమాన్యంకార్మిక సంఘాల మధ్య సత్సంబంధాలు కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ బ్రాంచ్ అధ్యక్షుడు జి. రాజారావు, కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, వై.వి. రావు, ఎలగొండ, శ్రీరామూర్తి, కొత్తపల్లి రమేష్‌బాబు, గడల నరసింహారావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి):

సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ సీహెచ్. వెంకటరమణ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవ, సమాజాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జయశంకర్ చూపిన మార్గం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం గోవిందరావు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, ఏఐటిదయూసి బ్రాంచ్ ఆఫీస్ బేరర్ సందేబోయిన శ్రీనివాస్ , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మొక్కపాటి వెంకటేశ్వర్లు, ఏజీఎం (సివిల్) సి.హెచ్. రామకృష్ణ, ఎజిఎం(ఫైనాన్స్) బిబత్స, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, డివైపిఎం హరీష్ , సీనియర్ పీఓ మురళి , ఐఎన్టియూసి ఫిట్ సెక్రటరీ సిహెచ్. సాగర్, ఏఐటిఎయూసి ఫిట్ సెక్రటరీ కే.సౌజన్య, ఇతర విభాగ అధికారులు, ఉద్యోగులు, మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనే నిజమైన నివాళి




**- బీఆర్ఎస్ నాయకుడు సంకుబాపన అనుదీప్**

కొత్తగూడెం (తెలంగాణ వాణి):

తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా నాయకుడు సంకుబాపన అనుదీప్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంతపరమైన పునాది వేసిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, నీళ్లునిధులునియామకాల కోసం జీవితాంతం పోరాడిన ఆయన ఆశయాలకు 2001లో కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ ఆవిర్భావంతో రాజకీయ రూపం లభించిందని అన్నారు.తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అని జయశంకర్ చెప్పిన మాటలను గుర్తు చేసిన అనుదీప్, తెలంగాణను తెలంగాణ బిడ్డలే పాలించినప్పుడే రాష్ట్ర ప్రయోజనాలు కాపాడబడతాయని పేర్కొన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రయోజనాలను సమర్థంగా రక్షించడంలో విఫలమైందని విమర్శించారు.మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితేనే ఆచార్య జయశంకర్ కలలు కన్న అభివృద్ధి తెలంగాణ సాకారమవుతుందని పేర్కొంటూ, ఆయన ఆశయాల సాధనే నిజమైన నివాళి అని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ పరిరక్షణ కోసం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, చుంచుపల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు ముత్యాల రాజేష్, సుజాతనగర్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సత్యనారాయణ నాయక్, సర్పంచ్ శ్రీకాంత్ నాయక్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ వేణు, సీనియర్ పార్టీ నాయకుడు రంగరాజు రాజేష్, రుద్రంపూర్ మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, సీనియర్ నాయకుడు కన్ని,మైనార్టీ నాయకులు,ఎండీ.హుస్సేన్ అన్వర్, మునీర్, ఎస్.కె. షమ్మివుద్దీన్, అహ్మద్, సీనియర్ నాయకులు పూల రవీందర్, మోరే పార్వతి, గాదం రాజేందర్, కాసోజు రామాచారి, రమంచి శ్రీనివాస్, దిద్ది రామన్,మధు సుధన్, రమేష్ నాయక,బానోతు రాము నాయక్,కలకోటి ఐలయ్య, సంగెపు రాము, రవి,విద్యాసాగర్, రాందాస్, మున్నా, శంకర్, సందీప్ రాజ్, తదితరులు పాల్గొన్నారు

## కొత్త పెన్షన్ నిబంధనలు పేదలకు అన్యాయం

**బీజేపీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్**



శంకరపట్నం, ఆగస్ట్ 6 (తెలంగాణ వాణి)

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్ అర్హత నిబంధనలను బిజెపి శంకరపట్నం మండల శాఖ ఖండించింది. గురువారం మండల బిజెపి అధ్యక్షుడు ఏనుగుల అనిల్ పేదలు, వృద్ధులు, వితంతు మహిళలకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రభుత్వం అంటూనే గతంలోని ప్రభుత్వాల కన్నా పెన్షన్ అర్హతల నిబంధనలు పెంచి వారికి అన్యాయం చేస్తుందని, వృద్ధాప్య పెన్షన్ అర్హత వయస్సును 70 నుంచి 57 ఏళ్లకు తగ్గించాలని, వితంతు మహిళలకు వయో పరిమితి లేకుండా పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతర అర్హత నిబంధనలను కూడా పునఃసమీక్షించి నిజమైన అర్హులకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే మండల వ్యాప్తంగా శాంతియుత ధర్నాలు, నిరసనలు చేపడతామని హెచ్చరించారు.కొత్త పెన్షన్ నిబంధనలను బీజేపీ ఖండించింది.వృద్ధాప్య పెన్షన్ వయస్సును 70 నుంచి 57 ఏళ్లకు తగ్గించాలని డిమాండ్.వితంతు మహిళలకు వయోపరిమితి లేకుండా పెన్షన్ ఇవ్వాలని విజ్ఞప్తి.ఇతర అర్హత నిబంధనలను పునఃసమీక్షించాలని ప్రభుత్వం కోరింది.డిమాండ్లు నెరవేరకపోతే మండల వ్యాప్తంగా శాంతియుత ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## రూ.241 కోట్లతో వనపర్తి ఐటీఐ హబ్‌కు శ్రీకారం

**నైపుణ్యాభివృద్ధికి కొత్త ఊపు.. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హర్షం**

వనపర్తి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):



Current Tender Details

| | | | |
|---|---|---|---|
| Tender ID | 716412 | Enquiry/IFB/Tender Notice Number | TGDETPMSETU/AIP/CLUSTER-8/2026 |
| Name of Work | RFP FOR AIP OF CLUSTER-8 WANAPARTHY | Tender Category | Services |
| Tender Type | OPEN | Estimated Contract Value | 240,00,00,000.00 |
| Bid Submission Closing Date | 17/08/2026 05:30 PM | Department | Department of Employment and Training |

వనపర్తి జిల్లాలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణకు దోహదపడే రూ.241 కోట్ల విలువైన అడ్వాన్స్‌డ్ ఇండస్ట్రియల్ పార్ట్‌నర్ (క్లస్టర్8) ప్రాజెక్టుకు టెండర్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టులో వనపర్తి ప్రభుత్వ ఐటీఐని హబ్‌గా ఎంపిక చేయడం జిల్లాకు గర్వకారణమని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్య () విధానంలో అమలుకానున్న ఈ ప్రాజెక్టు మంజూరుకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఇన్‌చార్జి మంత్రి దామోదర్ రాజ నర్సింహ, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ హబ్ పరిధిలో మన్ననూరు, మహబూబ్‌నగర్ బాలికల ఐటీఐ, దిండి, గద్వాల ప్రభుత్వ ఐటీఐలు అనుసంధానమై సమగ్ర నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా రూపుదిద్దుకోనున్నాయి. వనపర్తి ఐటీఐలో అత్యాధునిక ల్యాబ్‌లు, డిజిటల్ తరగతి గదులు, ఆధునిక యంత్రాలు ఏర్పాటు చేయడంతో పాటు రోబోటిక్స్, ఆటోమేషన్, ఎలక్ట్రానిక్స్, అధునాతన తయారీ వంటి పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన కొత్త కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. పరిశ్రమలతో ప్రత్యక్ష అనుసంధానం ద్వారా విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్‌లు, క్యాంపస్ నియామకాలు, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఐదేళ్లపాటు పరిశ్రమ భాగస్వామి ఈ క్లస్టర్ నిర్వహణ బాధ్యతలు చేపట్టి శిక్షణా నాణ్యతను పెంపొందించనున్నారు.ఈ ప్రాజెక్టుతో గ్రామీణ యువతకు స్థానికంగానే ప్రపంచస్థాయి నైపుణ్య శిక్షణ లభించడంతో పాటు దేశీయ, అంతర్జాతీయ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు విస్తరించనున్నాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తిని రాష్ట్రంలో ప్రముఖ నైపుణ్యాభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఇది కీలక ముందడుగని ఆయన అన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు




కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి):

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి వేడుకలను గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని హెచ్‌ఆర్‌డీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.జీఎం (పర్సనల్, వెల్ఫేర్, సీఎస్ఆర్ అండ్ సెక్యూరిటీ) కే. అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జనరల్ మేనేజర్ (ఎంపీ) టి. శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి, ఐఎన్‌టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి. త్యాగరాజన్, సీఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవరావు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జయశంకర్ జయంతిని సింగరేణి వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆర్థికవేత్త, విద్యావేత్తగా విశిష్ట సేవలందించిన జయశంకర్, నీళ్లునిధులు నియామకాల అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి తెలంగాణ రాష్ట్ర సాధనకు కీలకంగా కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిఎం (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో జనరల్ మేనేజర్ (ఎంపి) టి.శ్రీనివాస రావు తో పాటు గుర్తింపు సంఘం (ఏఐటి యూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టియూసి) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, కార్పొరేట్ సిఎంఓఏఐ ఉపాధ్యక్షుడు కేశవ రావు, జిఎం(ఈఅండ్ ఎం) ఓసినపి పి.ఎలిషా, జిఎం (పర్సనల్) ఐఆర్ & పిఎం జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ & ఆర్సి ఏజేఎం మురళీధర రావు, సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ, సెక్రటరీ జి.రాజేంద్ర ప్రసాద్, జిఎం(ఈ&ఎం) యూజి మైన్స్ కే.యాదయ్య, డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ బి.శివ కేశవ రావు, డివై.పిఎం లు కే.శివ కుమార్, కే.సునీల్ కుమార్, సీనియర్ పిఓ మండల శ్రీనివాస్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana



# గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల అభివృద్ధికి రూ.88.35 లక్షలు

## - పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

నేరేడుగొమ్ము, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):
నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి గిరిజన సంక్షేమ శాఖ నిధులతో రూ.88.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న కాంపౌండ్ వాల్, ప్రత్యేక మరమ్మత్తులు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ గురువారం అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన అదనపు నిధులను కూడా మంజూరు చేయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, కొత్త భవనాల నిర్మాణం, మరమ్మత్తులు, పరిశుభ్రత, భద్రతకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి మెరుగైన ఆహారం, అవసరమైన సౌకర్యాలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు ద్వారా ప్రభుత్వ విద్యను మరింత నాణ్యంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, దేవరకొండ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకురావడంలో తాను కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పాఠశాల సిబ్బందితో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ పులికంటి సుధాకర్, మాజీ జడ్పీటీసీ కేతావత్ బాలు నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ బైరెడ్డి కొండల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు సీనియర్ నాయకుడు యుగేందర్ రెడ్డి, గిరి యాదయ్య, గడ్డం వెంకటయ్య సోమాని నాయక్, పరిసర గ్రామాల సర్పంచులు, కొప్పుల సురేందర్ రెడ్డి, హేమ్లా నాయక్, స్థానిక ఉప సర్పంచ్ ఎలిజర్ల శ్రీను, పరిసర గ్రామాల ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, రామావత్ మోహన్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, యువకులు, తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి గడప గడపకు సంక్షేమం ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు అందించడమే ప్రజాపాలన లక్ష్యం: వొడితల ప్రణవ్



ఇల్లందకుంట, ఆగస్టు 6, (తెలంగాణ వాణి ప్రతినిధి) :
ప్రజలకు ఉపయోగపడే సీఎంఆర్ఎఫ్ ( సీఎంఆర్ఎఫ్ ) చెక్కులను లబ్ధిదారులకు త్వరితగతిన అందజేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమాన్ని ప్రతి గడపకు, అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికి చేరవేస్తోందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. గురువారం ఇల్లందకుంట మండల పరిధిలోని చిన్న కోమటిపల్లి, టేకుర్తి, బూజునూరు, రాచపల్లి, మల్లన్నపల్లి, శ్రీరాములపల్లి, కనగర్తి, లక్ష్మీజిపల్లి, మల్యాల, వాగొడ్డు రామన్నపల్లి తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా దాదాపు రూ.8 లక్షల విలువైన 24 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామాలు, పట్టణాల్లో పర్యటించే సమయంలో ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అలాగే శ్రీరాములపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను అభినందించారు. పలు గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, వాటిని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవాలయ చైర్మన్ రామారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది కుమార్, జిల్లా అధికార ప్రతినిధులు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బంగారు బాట చూపండి

## జిల్లా ఇంటర్ విద్య అధికారి అధ్యాపకులకు శిక్షణ తరగతులు





నిజామాబాద్ ఆగస్టు 06: (తెలంగాణ వాణి ప్రతినిధి)
మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్ కు బంగారు బాట చూపే విధంగా అధ్యాపకులు బోధన చేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం అధ్యాపకులకు రెండు రోజుల ఓరియంటేషన్ తరగతుల ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా ఇంటర్ విద్య అధికారి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ అధ్యక్షత వహించారు. జిల్లా ఇంటర్ విద్యార్థి అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న పేద, బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్య బోధన చేయాలని అన్నారు. ఇదివరకే మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ లో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్స్ అధ్యాపకులకు శిక్షణ, బోధనా మెళకువలను బోధించాలని అన్నారు. తెలుగు, హిందీ, సివిక్స్, ఎకనామిక్స్ సబ్జెక్ట్ లలో జరుగుతున్న శిక్షణ తరగతులకు జిల్లాలోని పలు ప్రాంతాల అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నర్సయ్య తదిరులు పాల్గొన్నారు. అంతకు ముందు ప్రొఫెసర్ జయశంకర్ జన్మదినం సందర్భంగా జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్, కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్, పలువురు అధ్యాపకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# సాయి నగర్‌లో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం...

## పోలీస్ స్టేషన్‌కు చేరిన పంచాయతీ

వేములవాడ,ఆగస్టు 06 (తెలంగాణ వాణి ప్రతినిధి) :
వేములవాడ పట్టణంలోని సాయి నగర్ కాలనీలో నివాసముంటున్న రెండు కుటుంబాల మధ్య చెత్త వేయడం విషయంలో వివాదం తలెత్తి, వాగ్వాదానికి దారితీసింది. ఈ ఘటన అనంతరం ఇరు వర్గాలు పరస్పరం పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నాయి. కోడం కనకయ్య ఇచ్చిన ఫిర్యాదులో తనపై దాడి చేయడంతో పాటు తన భార్యపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ సీనియర్ జర్నలిస్టు తుమ్మనపల్లి జనార్ధన్‌పై వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మరో వైపు తనపై కోడం కనకయ్య అనుచితంగా ప్రవర్తించాడని ఆరోపిస్తూ తుమ్మనపల్లి జనార్ధన్ కూడా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరు వర్గాల ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు. ఈ విషయమై టౌన్ సీఐ వీరప్రసాద్‌ను వివరణ కోరగా, ఇరు వర్గాల ఫిర్యాదులపై సమగ్ర విచారణ కొనసాగుతోందని, విచారణ అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# సెయింట్ జకారియాస్ పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన

రాజపేట ఆగస్టు: 06(తెలంగాణ వాణి విలేకరి)






యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలోని జాల గ్రామంలో ఉన్నసెయింట్ జెకర్యాస్ హైస్కూల్ (ఇంగ్లీష్ మీడియం) పాఠశాలలో బిషప్ జాన్ గొల్లపల్లి మరియు డైరెక్టర్ తిమోతి జాన్ గొల్లపల్లి ఆధ్వర్యంలో జెకరియా ఉన్నత పాఠశాలలో స్టూడెంట్ కౌన్సిల్ ఎలక్షన్స్ విద్యార్థి మండలి ఎన్నికలను ప్రజాస్వామ్యయుతంగా క్రమశిక్షణతో విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, బాధ్యత చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ఈ ఎన్నికల లక్ష్యం. స్కూల్ కెప్టెన్, వైస్-కెప్టెన్ స్పోర్ట్స్ కెప్టెన్, కల్చరల్ సెక్రటరీ హౌస్ కెప్టెన్‌లతో సహా వివిధ పదవులకు ప్రతినిధులను ఎన్నుకోవడానికి విద్యార్థులు ఉత్సాహంగా తమ ఓట్లను వేశారు. స్కూల్ ఇంచార్జ్ మన్నే వినయ్ కుమార్ ఉపాధ్యాయులు ఎన్నికల కమిటీ పర్యవేక్షణలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిపారు. ఎన్నికైన విద్యార్థి నాయకులు తమ తోటి విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల సంక్షేమం, అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తామని వాగ్దానం చేశారు. నాయకత్వం అంటే సేవ, నిజాయితీ జట్టుకృషి అని నొక్కిచెబుతూ, ప్రిన్సిపాల్ విజేతలందరినీ అభినందించి, ఎన్నికలలో పాల్గొన్న ప్రతి విద్యార్థిని ప్రశంసించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రజాస్వామ్య ప్రక్రియపై ఆచరణాత్మక అవగాహన కల్పించి బాధ్యతాయుతమైన పౌరులుగా మారడానికి వారిని ప్రేరేపించింది. ఎన్నికలను ఘన విజయంగా మార్చడంలో సిబ్బంది విద్యార్థులు చేసిన కృషిని పాఠశాల యాజమాన్యం గుర్తించి అభినందించారు.

# ఎల్ నినో ప్రభావంతో రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలి

## మండల వ్యవసాయ అధికారి రెహానా

డిండి ఆగస్టు 6 ( తెలంగాణ వాణి ప్రతినిధి )



నీటి వసతి లేని ప్రాంతాల్లో రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి రెహనా తెలిపారు. కందులు, పెసలు, మినుములు, నువ్వులు, కొర్రలు, ఆముదం, చిరుధాన్యాలు వంటి పంటలను సాగు చేయడం ఉత్తమం. ప్రస్తుతం బోర్లలో నీరు అందుబాటులో ఉందని అధిక విస్తీర్ణంలో వరి సాగు చేయకండి. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గే అవకాశం ఉన్నందున, తరువాత నీటి కొరత ఏర్పడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి రావచ్చు. అందువల్ల పంట మార్పిడిని పాటిస్తూ, వరి సాగుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయండి. ముఖ్యంగా కందులు వంటి వరి ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలను అందుబాటులోకి తీసుకురానుంది . కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కందులు మరియు ఇతర ఆరుతడి పంటల సాగుకు ముందుకు రావాలి అని తెలిపారు.

# వ్యాధినిరోధకత శక్తికి తల్లి పాలు ముఖ్యం



రాయికల్: ఆగస్టు 06(తెలంగాణ వాణి):
ఆగస్టు 01 నుండి 07 వరకు జరుగుతున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ నల్లాల స్వామి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృత ప్రాయమని, అదే బిడ్డకు రక్షణ కవచంలా పనిచేస్తుందని అన్నారు. తల్లిపాలలోనే సంపూర్ణ పోషకాలు, రోగనిరోధక శక్తి పెరుగుతుందని, అందుకే బిడ్డ ఆరోగ్యంగా, బలంగా ఎదుగుతాడని పేర్కొన్నారు. తల్లి-బిడ్డ ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ టీచర్ గాజంగి గోదావరి మాట్లాడుతూ తల్లిపాలు తాగిన శిశువుకు అంటు వ్యాధులు దరిచేరవని, రక్తహీనత రాదని తెలిపారు. తల్లిపాలు సులభంగా జీర్ణమై, భవిష్యత్తులో ఆస్తమా, అలర్జీ, శ్వాసకోశ, చర్మ వ్యాధుల నుండి బిడ్డను కాపాడుతుందని వివరించారు. అనంతరం 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సల్ల మహేష్, పంచాయతీ కార్యదర్శి రమ్యకృష్ణ, ఏఎన్ఎం సుల్తానా, బాలింతలు, గర్భిణీలు, పిల్లల తల్లులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధనే లక్ష్యంగా తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జయశంకర్

## నల్లగొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



నల్గొండ ఆగస్టు 6 ( తెలంగాణ వాణి ప్రతినిధి )
తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తన జీవితాన్ని ధార పోసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92 వ జయంతిని పురస్కరించుకొని, గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి ఆయన పూలమాలలువేసిఘనంగానివాళులర్పించారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు




జమ్మికుంట, ఆగస్టు 6,(తెలంగాణ వాణి ప్రతినిధి) :
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, వికాస్, అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ), శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఐ. రమేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్ శ్రీనివాస్, టీపీఎస్ రమేష్, బిల్ కలెక్టర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ రహదారిపై ఇష్టారాజ్యంగా అక్రమ టిఫిన్ సెంటర్లు..

## అడ్డగోలుగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన!



తిమ్మాపూర్, ఆగస్టు 6, (తెలంగాణ వాణి ప్రతినిధి)
కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని ఎనిమిదో డివిజన్ అలుగునూరు చౌరస్తా వద్ద రద్దీగా ఉండే రాజీవ్ రహదారి అక్రమ వ్యాపారాలకు అడ్డాగా మారుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా నడిరోడ్డుపైనే వెలుస్తున్న టిఫిన్ సెంటర్ల వల్ల ప్రయాణికులు, పాదచారులు నానాటికీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టిఫిన్లు కొనుగోలు చేయడానికి వచ్చే వినియోగదారులు తమ వాహనాలను రోడ్డుపైనే అస్తవ్యస్తంగా నిలపడంతో నిత్యం భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. స్థానిక కార్పొరేటర్ కార్యాలయం ముందే ఈ అక్రమ దందా యథేచ్ఛగా సాగుతున్నా, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి పరిశుభ్రత పాటించకుండా నిర్వహిస్తున్న ఈ కేంద్రాల వల్ల ప్రజారోగ్యానికి కూడా తీవ్ర ముప్పు వాటిల్లుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాదచారులకు నడకను దూరం చేస్తూ, ఫుట్‌పాత్‌లను సైతం ఆక్రమించి కొనసాగిస్తున్న ఈ అక్రమ వ్యాపారాలపై ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించాలి. ట్రాఫిక్ పోలీసులు, స్థానిక సంస్థల అధికారులు మరియు ఆహార భద్రతా శాఖ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న టిఫిన్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు మరియు వాహనదారులు కోరుతున్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్తగా చిరస్మరణీయ మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్




నారాయణఖేడ్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):
తెలంగాణ రాష్ట్ర సాధనకు సిద్ధాంతకర్తగా, ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ చిరస్మరణీయ మహనీయుడని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ 92వ జయంతి సందర్భంగా నారాయణఖేడ్‌లో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వీయ పాలన కోసం జీవితాంతం అహర్నిశలు కృషి చేసిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



రాయికల్: ఆగస్టు6(తెలంగాణ వాణి):
తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా రాయికల్‌లోని శ్రీ వెంకటేశ్వర మను మయ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మానాల వెంకటి, ప్రధాన కార్యదర్శి కొమురోజు వెంకట రాములు, కోశాధికారి మానాల శ్రీహరి, సభ్యులు పిప్పోజీ మహేందర్ బాబు, గట్టిపెల్లి నరేష్ కుమార్, పాలిక రవీందర్, శ్రీ గద్దె రాజు, గొల్లపల్లి వెంకటరమణ ,సుతారి కిషన్, చింతల అజయ్ కుమార్, మగ్గిడి మురళి, కొత్తపల్లి లింగమూర్తి, కిషన్, అంజయ్య, గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు యూనివర్సల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

పెద్దపల్లి, ఆగస్టు 6 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)



పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 2న ఎన్‌టీపీసీ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో యూనివర్సల్ స్కూల్ విద్యార్థి గుండా అనురాగ్ ప్రతిభ చాటాడు. 200 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ నెల 7వ తేదీన హనుమకొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో గుండా అనురాగ్ పాల్గొననున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సాధించిన విజయంపై పాఠశాల కరస్పాండెంట్ మొహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్ హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ అభినందించారు.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శుక్రవారం । 7 । ఆగస్టు । 2026

## రోడ్డు ప్రమాద బాధితుడి అవయవదానం.. నలుగురికి ప్రాణదానం

**పెద్ద శంకరం పేట, ఆగస్టు 6 (తెలంగాణ వాణి):**



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్‌డెడ్ అయిన పెద్ద శంకరం పేటకు చెందిన ఆర్ఎంపీ తోట రవీందర్ (35) అవయవాలను కుటుంబ సభ్యులు జీవన్‌దాన్ ద్వారా దానం చేశారు. దీంతో నలుగురికి ప్రాణదానం లభించింది. గురువారం ఆయన భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకురాగా, స్థానికులు రవీందర్ అమర్ రహే నినాదాలతో నివాళులర్పించారు. అనంతరం అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తో పాటు పెరుమాళ్ గౌడ్, సుభాష్ గౌడ్, సర్పంచ్లు, సాయి రెడ్డి, రాజు నాయక్ మాజీ ఎంపీటీసీలు, మురళి పంతులు, గోవింద్ రావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ భావజాలానికి దిక్సూచి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్

### ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్, ఆగస్టు 6 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

తెలంగాణ భావజాలానికి దిక్సూచిగా నిలిచి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సేవలు చిరస్మరణీయమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి సిద్ధాంతకర్తగా జయశంకర్ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తిత్వం జయశంకర్‌దని, ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి తెలంగాణ వాసి బాధ్యత అని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, ఆలోచనలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, రాజు, పండరి రెడ్డి, తాహిర్ అలీ ,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలువురు ప్రముఖులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే జిఎంఆర్



### పటాన్ చెరులో ఘనంగా జయంతి వేడుకలు

### విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

**పటాన్ చెరు ఆగస్టు 6, (తెలంగాణ వాణి):**

తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నంతా అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తొలి, మలి విడత ప్రత్యేక తెలంగాణ ఉద్యమాల్లో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందిస్తూ, ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తిగా జయశంకర్ సార్ చిరస్మరణీయులని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలన్న ఆకాంక్షతో ఆయన చేసిన కృషి, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుల్లో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రగణ్యులని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని పటాన్ చెరు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే జిఎంఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు యాదగిరి యాదవ్, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి, శ్రీధర్ చారి, అశోక్, వెంకటేష్, షకీల్, ధనరాజ్ గౌడ్, రామ్మోహన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లి పాలే శ్రేయస్కరం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారా గౌడ్



**పటాన్ చెరు/పెద్ద శంకరంపేట,ఆగస్టు 6, (తెలంగాణ వాణి);**

పుట్టిన పిల్లలకు తల్లి పాలే శ్రేయస్కరం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారా గౌడ్ అన్నారు. గురువారం నాడు పెద్ద శంకరం పేట మండల పరిధిలోని దానం పల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నారా గౌడ్ మాట్లాడుతూ శిశువుకు తొలి ఆరు నెలలు తల్లి పాలే సంపూర్ణ పోషకాహారమని చెప్పారు. తల్లిపాలతో వ్యాది నిరోదక శక్తి పెరుగుతుందని తల్లులకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచి కట్ట శంకర్, పంచాయతి కార్యదర్శి వెంకటరత్నం, ఉప సర్పంచ సంగయ్య, వార్డు సభ్యులు, పలువురు మహిళలు, ఇంకా అంగన్వాడీ టీచర్ లింగమణి, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ శ్రీశైల,ఆశా వర్కర్ కాసు ఇంతరులు పాల్గొన్నారు.